## వైభవంగా శ్రీనివాస కళ్యాణమహోత్సవం..

**కొనసాగుతున్న చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు**

**దేవరకద్ర,డిసెంబరు 06 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో మంగళ వారం శీనివాస కళ్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ పవిత్ర పూజా కార్యక్రమా న్ని కన్నుల పండువలా నిర్వహించారు. ఈ నెల 5 నుండి స్వామి వారి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్వామి వారి సన్నిధిలో వైభవపేతంగా ఈ పూజా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ముందు వేసిన ప్రత్యేక మండపంలో ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో కన్నులపండువలా నిర్వహించారు. అలాగే పంచామృతాభిషేకం,అలంకరణ,ప్రత్యేకనైవేద్యం తదితరు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వివిధ ప్రాంతాలనుండి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్,ఫౌండర్ ట్రస్టీ గోపాలచారి,మేనేజర్ ప్రసాద్‌లతో పాటు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు ప్రభోత్సవం....** దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా స్వామి వారి సన్నిధిలో ఉత్సవాల మూడవరోజు బుధవారం ప్రభోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రభవాహనంపై ఊరేగిస్తారు. అలాగే పంచామృతాభిషేకం,అలంకరణ,అశ్వవాహనసేవ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.



మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 06 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పాతపాలమూరు జైభీమ్ చౌరస్తా వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ డా.బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ హాజరై రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆ మహనీయుని త్యాగాలను మననం చేసుకున్నారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంత్రి పండ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింములు, వైస్ ఛైర్మన్ గణేష్, కౌన్సిలర్ శ్రీనివాసులు, పాతూరి రమేష్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పించిన మంత్రి

## బిల్లు రాలేదని అధికార పార్టీ కౌన్సిలర్ నిరసన.. కమిషనర్ హామీతో విరమణ..

**అమరచింత,డిసెంబర్ 06 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని 4వ వార్డులో అభివృద్ధి చేసి పనులకు మున్సిపల్ అధికారులు బిల్లులు ఇవ్వడంలేదని అధికార పార్టీకి చెందిన 4వ వార్డు కౌనిసలర్ సింధూజ మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త నాగభూషణంగౌడ్ కౌన్సిలర్ సింధూజతో మాట్లాడిన వినకపో వడంతో నిరసన తెలిపారు. రూ.1లక్షపెట్టి వార్డులో అభివృద్ధి పనులు చేసి 26నెలలు గడిచిన మున్సిపల్ అధికారులు పట్టించు కోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు కమిషనర్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో కమిషనర్ కౌన్సిలర్ సింధూజతో మాట్లాడి వారం రోజుల లోపు బిల్లు ఇస్తామని కౌన్సిలర్ కు కమిషనర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించింది..



అమరచింత మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న అధికార పార్టీ కౌన్సిలర్

## బాధిత మహిళల్ని అన్ని వేళలా ఆదుకోవాలి

### నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట,డిసెంబరు 06 ప్రభాతవార్త :** తమ సమస్యల విషయంలో సఖి కేంద్రాన్ని ఆశ్రయించే ప్రతి మహిళకు ఒక అర్థవంతమైన పరిష్కారాన్ని చూపించాలని ఉదయం సఖి కేంద్రం ఆకస్మిక తనిఖీ సందర్భంగా కలెక్టర్ కోయశ్రీహర్ష నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో స్త్రీసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. సఖి కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వాటిపై నిర్వాహకులు తీసుకున్న చర్యలపై ఫైల్స్ పరిశీలించారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 180 కేసులు నమోదైనట్లు సఖి వారు తెలిపారు. మైనర్ ఆడపిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,సరైన కౌన్సిలింగ్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. గృహహింస కేసుల్లో ఊరికే కౌన్సిలింగ్ ఇవ్వడం కాకుండా మహిళలకు అవసరమైన అన్నిసౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని కోరారు. కౌన్సిలింగ్‌కు రాని మగవారి విషయంలో అవసరమైతే పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఆయన పరిశీలించిన కొన్ని కేసుల్లో సఖి నిర్వాహకులు కేసును పోలీసులకు బదిలీ చేసినట్లు గమనించారు. ఆ తర్వాత కేసు ఏ విషయంగా పరిష్కారం అయిందనే విషయం నిర్వాహకుల వద్ద లభించలేదు. అలా కాకుండా వచ్చిన కేసు పోలీస్‌కు బదిలీ చేసినప్పటికి లభించిన పరిష్కారాన్ని ఫైల్‌లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి కేసును నిర్విరామంగా వ్యక్తిగతంగానో..





రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

- మిగతా2లో..

## రెండోవిడత కంటి వెలుగుకు.. ప్రణాళిక సిద్ధం..!

- రెండో విడత కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణకు సూక్ష్మ ప్రణాళిక రూపొందిస్తాం
- పంచాయితీ, మున్సిపల్ శాఖల అధికారులతో పాటు వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి..
- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి హరీష్, రాష్ట్ర వైద్యశాఖ కమీషనర్ శ్వేతామహంతి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు, కమీషనర్ శ్వేతామహంతి











వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉమ్మడి జిల్లా కలెక్టర్లు యాస్మిన్‌భాష, వెంకట్‌రావు, కోయ శ్రీహర్ష, ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు, వైద్యాధికారులు, మున్సిఫల్ కమీషనర్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 06 ప్రభాతవార్త :** కంటివెలుగు నిర్వహణపై మంగళవారం రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హైదరాబాద్ నుండి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో అన్ని జిల్లాల కలెక్టర్లు వైద్యారోగ్యశాఖ అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కలెక్ట ర్లతో మాట్లాడుతూ జిల్లాల్లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణకు 32 బృందాలు అవసరమని, 2,3 మండలాలలో జనాభా ఎక్కువ గా ఉన్నచోట ఇంకా అవసరమైతే ఎక్కువ బృందాల ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కంటి వెలుగు సక్రమ నిర్వహణకు సూక్ష్మ ప్రణాళిక తయారు చేస్తు న్నామని, మొదటి విడత నిర్వహించిన కంటి వెలు గులోని కొన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీ లు విలీనమయ్యాయి, వాటిని కూడా మున్సిపాలిటీ లో నిర్వహించేవిధంగా ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ఈ విడత కంటివెలుగు సందర్భంగా మందులతో పాటు, అద్దాలు ఇతర అవసరమైన సా మాగ్రి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పూర్తిస్థాయి లో సూక్ష్మ ప్రణాళిక తయారు చేసిన అనంతరం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి, జిల్లా మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రజాప్రతినిధులు, అధికా రులతో సమావేశం ఏర్పాటు చేయాలని, అదేవిధం గా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతిని ధులతో జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశం నిర్వ హించి కంట వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించాలని కంటి వెలుగుపై గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని అన్నారు. రాష్ట్రవైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వి, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ శ్వేతా మహంతి, కంటి వెలుగుపై పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా రూపొందించిన పథకంకంటి వెలుగు అన్నారు. మొదటి విడత కంటి వెలుగు నిర్వహించి 4 సంవ త్సరాలు పూర్తయి నందున ఈ మధ్య సమయంలో సైట్ పెరగ డం, అద్దా లు పాడై పోవడం వంటి వాటి ని దృష్టిలో ఉంచుకుని మరోసారి కంటి వెలుగు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్,జిల్లా వైద్యారోగ్యశాఖ ఇంఛార్జి అధికారి డా.శశికాంత్, డిపిఓ వెంకటేశ్వర్లు, భూ త్పూర్, బాదేపల్లి మున్సిపల్ కమిషనర్లు నూరుల్ నజీబ్, మహ్మద్ షేక్ తదితరులు విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

**వనపర్తిలో...** జిల్లాలోని, గ్రామాలు, మున్సిపల్ వార్డులు వారీగా కంటి వెలుగు శిబిరాల షెడ్యూల్ ను పంచాయితీ అధికారులు, మున్సిపల్ కమిష నర్లు, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళి కలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు అవ సరమైన సామాగ్రిని, రీడింగ్ కళ్లద్దాలను అన్ని జిల్లాలకు అందజేస్తామని, వాటిని పీహెచ్‌సీ ద్వారా బృందాలకు పంపిణీ చేయాలని మంత్రి సూచించా రు. కంటి పరీక్షలు నిర్వహించిన వెంటనే వాటికి రీడింగ్ కళ్లద్దాలను అదే రోజు, డిస్టెన్స్ స్పెసిఫిక్ కళ్లద్దాలు నెల రోజుల్లో అందజేస్తామని మంత్రి తెలిపారు, జిల్లా ఆప్తామాలజిస్టుల నియామకాలు త్వరగా పూర్తి చేసి జాబితా అందజేయాలని ఆయన తెలిపారు. సరోజిని కంటి ఆసుపత్రి, ఎల్‌బీ ప్రసాద్ ల్యాబ్ లలో శిక్షణ అందజేయడం జరుగుతుందని వైద్య బృందాలకు అవసరమైన డాటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం చేపట్టి వారికి జిల్లా స్థాయిలో అవస రమైన శిక్షణ అందించాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో నూతనంగా 959మంది డాక్టర్ల నియామకం వారం రోజుల్లో పూర్తి అవుతుందని అదనంగా ఆర: బీఎస్‌కె వైద్యులను, ఆయుష్ వైద్యులను వినియో గించుకోవాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డేటా ఎంట్రీ చేయటకు 85 ట్యాబ్ లు అందుబాటులో ఉన్నాయని, ఇంకా 79 ట్యాబ్ లు కొత్తవి అందజేయాలని మంత్రిని ఆమె కోరారు. జిల్లా అధికారులు మున్సిపల్ కమిష నర్లు, వైద్య అధికారులు సమన్వయంతో షెడ్యూల్ తయారు చేస్తామని ఆమె తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సూచనలతో జిల్లాలో విజయవంతంగా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు చర్యలు తీసు కుంటామని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరె న్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, డీపీఓ సురేష్, ఏఓ డా.సాయినాథ్, డా.ఇస్మాయిల్, వన పర్తి, కొత్తకోట,ఆత్మకూర్,జిల్లా మున్సిపల్ కమిషనర్ లు విక్రమ్ సింహారెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్, ఖాజ, మెయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్‌లో...** 2023 జనవరి 18 నుంచి ప్రారంభం కానున్న కార్యక్రమం 100 రోజుల పనిదినాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం, పండుగ సెలవు దినాల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడదన్నారు. 100 పని దినాల్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని మున్సిపాలిటిలు, మండలాలు, గ్రామ పంచాయతీల్లో నిర్వహించి ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష జరిగే విధంగా సూక్ష్మ ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 866498 జనాభా కలిగి ఉన్నారని, 100రోజుల్లో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేందుకు 50 బృందాలను ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. అదనంగా 5 బృందాలను ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో వైద్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి ఎస్.ఎ.యం రిజివి, కమీషనర్ శ్వేతామహంతి, డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా నుంచి అదనపు కలెక్టర్ మనుచౌదరి, జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్, మున్సిపల్ కమీషనర్ జయంత్‌కుమార్, ప్రోగ్రామ్ అధికారులు తదితరులు ఉన్నారు.

**నారాయణపేటలో...** జనవరి 18 నుండి ప్రారంభించనున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సూచించారు. మంగళవారం ఉదయం జగిత్యాల నుండి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమ అమలు విధి విధానాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఏరోజు ఏగ్రామంలో ఏ వార్డులో కంటి వెలుగు పరీక్షలు నిర్వహించబడతాయో ముందుగానే ప్రజలకు పూర్తి సమాచారం ఉండాలని దానిక నుగుణంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించా లని సూచించారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి కార్యక్రమం విజయవం తం చేసేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. జిల్లాస్థాయిలో జిల్లా వైద్యారోగ్య అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఏ రోజుకా రోజు చేసిన పరీక్షల వివరాలు ఆన్‌లైన్‌లో నమెదు చేయించాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ సమయంలో ఇతర వైద్య సేవల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పల్లె దవాఖానాలు ప్రారంభించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో జనాభా ప్రాతిపదికన 100 రోజుల్లో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేందుకు టీంలను ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా టీంలను ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్‌ఎం రిజివి, కమిషనర్ శ్వేతా మహంతి, డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొనగా జిల్లా నుండి అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, జిల్లావైద్యాధికారి డా. రాంమనోహర్‌రావు, మక్తల్, కోస్గి మున్సిపల్ కమిషనర్లు మల్లికార్జున్, పూర్ణచందర్, ఎఈ మహేష్,ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 06 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవనాల నిర్మాణానికి అడిగిన తక్షణమే 10 ఎకరాల స్థలం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్. గతనెల జిల్లాలోని అడ్వకేట్లు తనను కలిసి ప్రస్తుతం ఉన్న జిల్లా కోర్టు భవన సముదాయంలో 16 కోర్టులను ఇరుకైన భవనాలలో నిర్వహిస్తున్నందున జడ్జిల కు, అడ్వకేట్‌లకు, క్లైంట్లకు సరైన వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని తన దృష్టికి తీసుకువచ్చారని, ఈ విషయాన్ని తాను సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, మంగళవారమే జిఓఎంఎస్ నంబర్ 141ను విడుదల చేస్తూ జిల్లా కోర్టు భవనాల నిర్మాణానికి 10 ఎకరాల స్థలం కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని బండమీదిపల్లిలోని 624,631 సర్వే నంబర్లలో 10 ఎకరాల స్థలాన్ని నూతన కోర్టు భవనాల నిర్మాణానికి మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఇందుకుగాను ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే కోర్టు భవనాల నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.



## రేషన్ బియ్యం అక్రమ దందాపై ఉక్కుపాదం..

- సమాచారం ఇస్తే దాడులు చేసి కేసులు నమోదు చేస్తాం..
- ఇటీవలె 297 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత
- శ్రీరంగాపురం మిల్లుపై కేసు నమోదు..
- సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం..
- ప్రభాతవార్తతో జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్.సుదర్శన్.

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 06 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ దందా చేసే వారిపై ఉక్కుపాదం మోపు తామని జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్.సుదర్శన్ తెలిపారు. మంగళవారం తమ ఛాంబర్ లో ప్రభాతవార్త ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం రూ.1కిలో బియ్యం ఇస్తున్న పథ కంలో కొందరు వ్యక్తులు తలదూర్చి రేషన్ దుకాణాలు, పల్లెల్లో రేషన్ కార్డుదారుల దగ్గర ఎక్కువ ధరకు కొని రైస్ మిల్లులకు తరలి స్తూ అవే బియ్యాన్ని సీఎంఆర్ గోదాం లకు పంపిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ దందాపై జిల్లా ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని ఇటీవలె రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుండి 297 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో శ్రీరంగాపురంలోని ఒక రైస్ మిల్లుకు తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు లారీ ని పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు డీఎస్ఓ తెలిపారు. రేషన్ బియ్యం అక్రమదందాపై ప్రజలు, వినియోగదారులు ఎవరు సమాచా రం ఇచ్చిన వారి సమాచారం గోప్యంగా ఉంచి రేషన్ బియ్యం రీసైక్లింగ్ దందాను అరికడతామని ఆయన పేర్కొన్నారు. గతంలో ఆదిలాబాద్‌లో డీఎస్ఓ పని చేసిన అనుభవంతో పాటు సివిల్ సప్లై కమిషనర్ కార్యాలయంలో కూడా పని చేయ డం జరిగిందన్నారు. జిల్లాలో నందకిషో ర్, వేణు, ఫరీదాబేగం ముగ్గురు ఎన్ ఫోర్స్‌మెంట్ డీటీలు ఉన్నారని అవసరమైన చోట పోలీసుల సహ కారం తీసుకుంటామని డీఎస్ఓ తెలిపారు.



ప్రభాతవార్తతో మాట్లాడుతున్న జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్.సుదర్శన్

## అభివృద్ధి చేసే బాధ్యత నాది.. ఎన్నికల్లో ఇంకొకరికి స్థానం లేదని .. కాలనీలో బోర్డులు పెట్టే బాధ్యత తీసుకుంటారా..?

- 30వ వార్డులో రూ.2.10కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.
- పార్కు ఏర్పాటు కు హామీ..
- ఈనెల 12 తరువాత ప్రతి రోజు రెండు వార్డుల్లో పర్యటిస్తా..
- ఏడాదిన్నర లోపు వనపర్తిలో పలు ఆహారపు శుద్ధి పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం..
- వాటి ద్వారా మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు..
- రూ.25లక్షలతో నిర్మించే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి శంకుస్థాపన..
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 06 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని అన్ని వార్డుల్లో మీరు అడిగిన పనులు చేసి పెడతా..అట్ల చేస్తేనే వచ్చేఎన్నికల్లో ఓట్లు అడుగుతా లేదంటే ఓట్లు అడగను అన్ని పనులు నేనే చేసినప్పుడు.. ఇంకొక్కరు ఓట్లు అడగడానికి రావొద్దు అంటూ కాలనీల్లో బోర్డులు పెడతారా అంటూ మహిళలకు మంత్రి నిరంజన్ రెడ్డి ఆసక్తికరమైన ప్రశ్న వేశారు. ఇందుకు మహిళలు సరే నని మంత్రికి చప్పట్లతో మద్దతు ఇచ్చారు. 30వ వార్డులో మంగళవారం రూ.2.10కోట్ల సబ్ ప్లాన్ నిధులతో జంగిడిపురం, రాజీవ్ గృహకల్ప సమీపంలో సీసీరోడ్డుకు శంకు స్థాపన కార్యక్రమానికి హాజరైన మంత్రి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలకు ఈ ప్రశ్న వేశారు. అనంతరం పలు అంశాలపై మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 30వవార్డులో ప్రజల కోరిక మేరకు నూతన పార్కు ఏర్పాటుకు హామీ ఇచ్చారు. స్థలాలు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరిస్తామని వనపర్తి జిల్లా నూతనంగా ఏర్పాటు కావడంతో ఉపాధి అవకాశాలు పెరిగి నూతనంగా ఇండ్ల నిర్మాణాలతో కొత్త కాలనీలు ఏర్పడుతున్నాయని వివిధ రకాల షోరూమ్స్, మాల్స్ జిల్లా కేంద్రానికి వస్తున్నాయని భౌగోళికంగా పట్టణం నలువైపులా విస్తరిస్తుందని దానికి అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఏడాదిన్నర లోపు వనపర్తి సమీపంలో పలు ఆహారపు శుద్ధి పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని వాటి ద్వారా మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఏడాదిలో కేసీఆర్ అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారని ఆయన గుర్తు చేశారు. స్థానికంగా ఆలయాలు నిర్మించుకునే వారికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈనెల 12 తరువాత పట్టణంలో ప్రతి రోజు రెండు వార్డుల్లో పర్యటించి సమస్యలు ఏఒక్కటి లేకుండా పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

- మిగతా2లో..

## కోయిల్‌సాగర్ నీటి విడుదల వాయిదా

**దేవరకద్ర,డిసెంబరు 6 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ నీటి విడుదలను ఈ నెల 15కు వాయిదా వేసినట్లు నీటి పారుదల ఈఈ ప్రతాప్‌సింగ్ మంగళవారం తెలిపారు. ఈనెల 7న ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయాల్సి ఉండగా దేవర కద్ర, నారాయణపేట ఎమ్మెల్యేల ఉత్తర్వుల ప్రకారం ఈనెల 15కు వాయిదా వేసినట్లు తెలిపారు. కావున ఈ విషయాన్ని ప్రాజెక్టు ఆయకట్టు రైతులు గమనించాలని ప్రతాప్‌సింగ్ కోరారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,డిసెంబరు6 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం83కింటాళ్ళసోనాధాన్యాన్ని రైతులువిక్రయానికి తీసుకవ చ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2350 ధర పలికింది. అలాగే అతితక్కువగారూ.1959 ధరపలికినట్లుమార్కెట్అధికారులు తెలిపారు.

## బ్రహ్మోత్సవాలలో బందోబస్తును పరిశీలించిన సిఐ

**నారాయణపేట,డిసెంబరు6 ప్రభాతవార్త:** మక్తల్ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్స వాలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో బందోబస్తు ఏర్పాట్లను సిఐ సీతయ్య పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ పడమటి ఆంజనే యస్వామి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనయ సంఘటనలు జరగ కుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయ డం జరుగుతుందని, మహిళలు ధరించే బంగారు వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని ప్రత్యేకంగా మహిళల రక్షణకోసం షీటీం పోలీసులు, దొంగ తనాల నిర్మూలనకు మఫ్టీలో పోలీసులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆలయం చుట్టు రూట్‌మ్యాప్ సెంట్రీలు, రథోత్స వం రోజు రోప్ పార్టీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతరలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందస్తు ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆలయ అధికారులతో మాట్లాడి అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని సిఐ తెలిపారు. బందోబస్తు ఏర్పాటులో ఎస్సైలు మక్తల్ ఎస్సై పర్వతాలు,ఉట్కూర్ ఎస్సై రాములు, మాగనూరు ఎస్సై నరెం దర్, కృష్ణ ఎస్సై విజయభాస్కర్‌లు జాతర బందోబస్తులో ఉన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన నిరుపేద విద్యార్థి

**వెల్దండ, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామానికి చెందిన పకాడి ప్రజ్వలిక ఎంబీ బీఎస్‌లో సీటు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజ్వలిక తండ్రి రామదాసు వృత్తి రీత్యా కారు డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తూ కుటుం బాన్ని పోషిస్తున్నాడు. నిరుపేద కుటుంబంలో పుట్టి చదువులపై ఆసక్తి పెంచు కొని కష్టపడి చదివి కరీంనగర్‌లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సంపా దించింది ప్రజ్వలిక. ఈ సందర్భంగా ప్రజ్వలిక మాట్లాడుతూ నిరుపేద కుటుం బంలో పుట్టిన నాకు ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయని, ఆర్థిక ఇబ్బందు లను పట్టించుకోకుండా చదవే లక్ష్యంగా పెట్టుకొని చదువుకొని మెడిసిన్‌లో సీటు సంపాదించాను. మెడిసిన్ పూర్తి చేసి నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తానని ఆమె తెలిపారు.

## ప్రారంభమైన ఆంజనేయస్వామి ఉత్సవాలు

**దేవరకద్ర,డిసెంబరు 6 ప్రభాతవార్త:** దేవరకద్రలో మంగళవారం శ్రీ ప్రస న్నాంజనేయస్వామి ఉత్స వాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది స్వామివారి ఉత్స వాలను పట్టణప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామివారి ఉత్స వాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఉత్స వాలలోని మొద టిరోజు స్వామి వారి సన్నిధిలో మన్యుసూక్త పునశ్చరణ హోమాన్ని దేవ స్థానంలో సాంప్రదాయరీతిలో పురోహితులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని రకరకాలపూలు,వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేసి అలంకరించారు. అలాగే స్వామి పూజారులు శ్రీనివాసచారి,ప్రాణేశ్‌చారి,సంజీవచారిల అధ్వర్యంలో వారికి అభిషేకాలు, అర్చ నలు నిర్వహించారు.

**నేడు అఖండభజన ప్రారంభం:** శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఉత్స వాలలో భాగంగా బుధవారం దేవస్థానం ముందు పచ్చనిపందిరి వేసి అఖంఢ భజన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించనున్నారు. అలాగే ఉత్స వాలలోని ప్రధాన ఘట్టమైన రథోత్స వాన్ని ఈ నెల 8న తెల్లవారుజామున 5.30లకు స్వామి వారి రథోత్స వాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్ర మంలో పట్టణప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారికి వివిధ పూజలు నిర్వహించనున్నారు.

## మహిళ కడుపులో నుంచి 12 కిలోల కణతి తొలగింపు

**కల్వకుర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** అనారోగ్య మహిళ కడుపులో నుంచి 12 కిలోల కణతి తొలగించిన సంఘటన కల్వకుర్తి పట్టణంలోని మహిత ఆసు పత్రిలో మంగళవారం చోటు చేసుకుంది. ఆసుపత్రి వైద్యురాలు యశోదబాయి తెలిపిన వివరాల మేరకు వంగూరు మండలంలోని పోల్కంపల్లి గ్రామ నిరు ఎద దళిత కుటుంబానికి పెంటమ్మ అనే మహిళ గత వారం రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతూ సోమవారం మహిత ఆసుపత్రికి వచ్చి మహిళా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి కణతి గడ్డతో పాటు మూత్ర పిండాల్లో చిన్న చిన్న 8ఎం.ఎం. మూడు రాళ్లు ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత తమ వైద్య బృందంతో కలిసి పెంటమ్మకు శస్త్ర చికిత్స నిర్వహించి కణతి గడ్డను, మూత్రపిండంలోని రాళ్లను తొలగించినట్లు యశోదబాయి తెలిపారు. ప్రస్తుతం పెంటమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యురాలు యశోదబాయి తెలిపారు. ఈ శస్త్ర చికిత్సలో అనిస్తిషియా వైద్యుడు చంద్రకాంత్, మూత్రపిండాల వైద్యు డు సుదర్శన్, క్యాన్సర్ సర్జన్ రామకృష్ణ, భరత్, డాక్టర్ యశోదబాయి, ఆసు పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఆసుపత్రి వైద్యురాలుకు రుణపడి ఉంటా:** గత వారం రోజులుగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న తన తల్లి పెంటమ్మను అతి తక్కువ ఖర్చుతో శస్త్ర చికిత్స చేసిన మహిత ఆసుపత్రి వైద్యురాలు యశోదబాయికి రుణపడి ఉంటా నని బాధితురాలి కుమారుడు బాలస్వామి పేర్కొన్నారు.

## ప్లే కార్డులతో బీజేపీ నాయకుల నిరసన

**వనపర్తి టౌన్,డిసెంబర్ 6 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో ఉన్న కన్యకాపరమేశ్వరా దేవాలయంలో హిందూ దేవతల విగ్రహాలను ధ్వంసం చేసి మోరీలో పడేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్డులతో ఉన్న ప్లే కార్డులతో దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వనపర్తి రోడ్ల విస్తరణలో బీజేపీ ప్రతిపక్ష పార్టీ పూర్తి సంపూర్ణంగా మద్దతు తెలిపింది. హైదరాబాద్, మహబూబ్‌నగర్ తెలంగాణలో అన్ని పట్ట ణాల్లో దేవాలయాలు, మసీదులు, చిర్చలు ప్రార్థనా మందిరాలను వదిలేసి రోడ్ల విస్తరణ చేపట్టారు. మంత్రి నిరంజన్ రెడ్డి రోడ్ల విస్తరణకు ప్రత్యేక నిధు లు తేకపోయినా మున్సిపాలిటీ నిధులతో రోడ్ల విస్తరణ చేస్తున్నప్పటికీ పూర్తి మద్దతు తెలిపామని అన్నారు.పేదలకు అందాల్సి న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రోడ్ల విస్తరణలో పోయినటువంటి వారికి నష్టపరిహారం ఇవ్వకుండా డబుల్ బెడ్ రూం ఇవ్వడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. దేవాలయ కమిటీ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి వారుకొంత సమయం కావాలని కోరినప్పటికీ ఆగ మేఘాల మీద హిందూ దేవత విగ్రహాలను ధ్వంసం చేసి మోరీలో పడేశారు కానీ మంత్రి నిరంజన్ రెడ్డి వారిపై కేసులు పెట్టకుండా కాపాడుతున్నారని అన్నారు. ఇతర మతస్తుల ప్రార్థన మంది రాలపై దాడి చేసి ఉంటే మంత్రి నిరంజన్ రెడ్డి ఆగ మేఘాల మీద పోలీసు కేసు పెట్టి అరెస్టు చేయించేవాడు అని మరి ఎందుకు వివక్ష అని ఎద్దేవ చేశారు.వనపర్తి నియోజకవర్గ ప్రజలుగమనించాలని అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అది ఒక్కరి వల్ల సాధ్యం కాదు అహంకారం, దౌర్జన్యం ప్రజాస్వా మ్యానికి చోటు లేదు అని చట్టాని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ పాలన సాగి స్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద ఎమ్మెల్యేలు కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడి వచే,ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అయినా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని మండిపడ్డారు.ఈ అవినీతి రాజకీ య వ్యభిచారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొదలైంది ఇది తెలంగాణ రాష్ట్ర వినాశనానికి దారి తీస్తుందని వారు బి.కృష్ణ హెచ్చరించారు.



## విద్యార్థులు మంచిని గ్రహించి..చెడుకు దూరంగా ఉండాలి

● లెట్ మి ప్లే.. మంచి ముత్యాలు పుస్తకాలు విద్యార్థులను ఉన్నత స్థాయికి చేరుస్తాయి: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



లెట్ మీ ప్లే, మంచి ముత్యాలు పుస్తకాలను ఆవిష్కరిస్తున్నా మంత్రి , ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి(పాన్‌గల్),డిసెంబర్ 6 ప్రభాతవార్త:** పాన్‌గల్ జిల్లా పరి షత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సంయుక్తంగా రచించిన లెట్ మీ ప్లే.., మంచి ముత్యాలు పుస్తకం విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసు కెళ్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి, కొల్లా పూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళ వారం పాఠశాలకు చెందిన విద్యార్థులు 73మంది రచించిన లెట్ మీ ప్లే సంకలనాన్ని,రచయిత సుధాకర్‌గౌడ్ రచించిన మంచి ముత్యాలు పుస్తకా లను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడుతూ రచనలు అలవాటు చేసుకొని వాటిని చదివే విధంగా పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అలాగే మన చుట్టు జరిగే మంచి చెడులను గ్రహించి మంచిని చేరదీసి చెడుకు దూరంగా ఉండాలని వారు విద్యార్థులకు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 5,6 మెడికల్ కలాశాలలు ఉండేవని 8ఏళ్ల తెలంగాణ రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను స్థాపించుకోవడం జరిగిందని వారు గుర్తు చేశారు. వచ్చే ఏడావి ఏర్పాటు అయ్యే మెడికల్ కళాశాలలో జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. గతంలో తెలివి తేటలు, చదువుపై ఆసక్తి చదువుకునే అవకాశాలు, స్తోమత లేక ఎంతో మంది అవకాశాలు వదులుకున్నారని ఈ తరం విద్యార్థులు అలా బాధపడకూడదన్న లక్ష్యంతో రాబోయే తరాలకు వైద్యవిద్య అందుబాటు లో ఉండాలనే సంకల్పంతో రాష్ట్రంలో పెద్దఎత్తున వైద్య కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. గతంలో స్థానికంగా విద్య బోధన,సరి పోయినన్ని కళాశాలలు,పాఠశాలు లేక కిలో మీటర్ల మేర నడిచి చదువుకున్న వారు ఉన్నారని దాంతో పాటు అతి పేదరికంలో ఉన్నా వేలాది మంది చదువుకోలేక తమ భవిష్యత్తును సైతం కోల్పో యారని ఈ కాలం నాటి విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పించి విద్యామోధన చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ సాయి చంద్, వనపర్తి మున్సి పల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీదర్, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి,జడ్పీటీసీ లక్ష్మీ, హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్



:జిల్లా ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర ఎన్సీడీ విభాగం స్టేట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జగన్నాధం రెడ్డి బృందం

**వనపర్తి టౌన్,డిసెంబర్ 6 ప్రభాతవార్త:** త్వరలో ఏర్పాటు చేయబోతున్నా కాన్సర్ డే కేర్ సెంటర్ కు అనువైన స్థలం ఎంపిక చేసేందుకు అవస రమైన ఏర్పాట్లను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ని మంగళవారం రాష్ట్ర ఎన్సీడీ విభాగం, స్టేట్ ప్రోగ్రాం కొఆర్డినేటర్ జగన్నాధం రెడ్డి, స్టేట్ సీపీహెచ్ఓ డా.శ్రవణ్ రెడ్డి గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డా.నరేంద్రకుమార్, డా.రాజ్ కుమార్ తో కలిసి సందర్శించారు. కీమో థెరపి సెంటర్ ను త్వరలో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో ప్రారంభిచబోతున్నట్లు వారు తెలిపారు. ఆదిలాబాద్, వనపర్తి, ఖమ్మం సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల ఇందులో ప్రదానంగా క్యాన్సర్ పేషెంట్లుగా గుర్తించబడిన వారికి క్యాన్సర్ ఆసుపత్రిలలో ఎమ్ఎన్‌జీ ఆసుపత్రి, బసు తారకం క్యాన్సర్ ఆసుపత్రిలలో నిర్ధారించిన క్యాన్సర్ చికిత్స ను వనపర్తి జిల్లాలోని కీమో థెరపీ సెంటర్ నందు ఫాలో అప్ ట్రీట్మెంట్ ను ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. దీనివలన ప్రదానంగా క్యాన్సర్ రోగుల కు ప్రతి సారి హైదరాబాద్ వెళ్లవలసి తప్పుందని అంతేకాకుండా ఆర్థిక పరంగా ప్రయాణానికి సంబందించి వ్యవ ప్రయసాలు కూడా తప్పుతా యని తెలిపారు. ప్రస్తుతం దూరబారం వల్ల చికిత్స ను పూర్తి స్థాయిలో కొనసాగించలేక క్యాన్సర్ పేషెంట్‌లు మధ్యలోనే చికిత్సను వదిలేస్తున్న తెలిపారు. ఈ కేంద్రం ఏర్పాటు చేయడం వలన క్యాన్సర్ రోగులకు ఎంతో సౌకర్య వంతగా ఉంటుందని ఈ కీమో థెరపీ డేకేర్ సెంటర్‌నందు ఒక వైద్యాధికారి, ఇద్దరు స్టాఫ్ నర్సులు సేవలందిస్తారని తెలిపారు. వీరు జనరల్ పీజీషియన్, అనస్థీషియా గుర్తింపుబడిన క్యాన్సర్ రోగులకు ఫాలోఅప్ ట్రీట్మెంట్ ను కొనసాగిస్తారని అన్నారు. అవసరమైనచో వారికి చికిత్స రూపొందించిన క్యాన్సర్ ఆసుపత్రి వైద్యలతో కూడా సంప్రదిం పులు జరుపుతారని తెలిపారు. ఈ క్యాన్సర్ డే కేర్ సెంటర్ వనపర్తి జిల్లా లోని క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు చికిత్స పొందడంలో ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు.అనంతరం ఎన్సీడీక్లినిక్‌ను జిల్లా పాలియా టీవ్ సేవా కేంద్రాన్ని సందర్శించిరోగులకు అందుతున్నసేవలపట్ల సంతృ ప్తిని వ్యక్తం చేశారు.ఈ బృందంతో పాటు వైద్యులు డా.హరీష్, డా.వేణు గోపాల్‌రెడ్డి, జిల్లా ఎన్సీడీ సమన్వయకర్తపి.సాయిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి బాలలే.. రేపటి పౌరులు

- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



విద్యార్థికి నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, డిసెంబర్6,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి ఉన్నతమైన స్థానంలో నిలువాలని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని బాలుర జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో క్లాస్‌మెంట్ క్లబ్ అచ్చంపేట వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు డివిజన్ స్థాయి ఇంగ్లీష్, వక్తబరి టెస్ట్ కార్యక్రమానికి ప్రభు త్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లాస్‌మెంట్ క్లబ్ ద్వారా విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయకరమన్నారు. అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి రూ.50లక్షలు మంజూరు చేయించడమైందని ఆయన తెలిపారు. నిధులను కేటాయించి కళాశాల అభివృద్ధి కోసం ముందుకు సాగాలన్నారు. చరిత్రలో మరుపు రాని రోజుగా గుర్తు చేస్తూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముందుకు సాగి వారి సాధించి పెట్టిన హక్కుల ద్వారా ప్రజాప్రతినిధులుగా ఉన్నామని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ముందుకు సాగుతూ చదువుల్లో, క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం సహకారం అందిస్తుందని, డివిజన్ స్థాయి గ్రామర్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులకు రూ.1000ల చొప్పున నగదు ప్రోత్సాహకం అందించారు. అనంతరం క్లాస్‌మెంట్ క్లబ్ సభ్యులు ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల రాజును శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, క్లాస్‌మెంట్ క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లాను వెట్టి కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

ప్రతి ఒక్కరూ వెట్టి కార్మిక చట్టాలు, అంతర్ రాష్ట్ర కార్మిక చట్టాలపై అవగహన కలిగి ఉండాలి: జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు6 ప్రభాతవార్త:** అధికారులతో పాటు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ పరిశ్రమ, ప్లయి యాష్ తదితర చిన్నచిన్న పరిశ్ర మలు నిర్వహించే యజమానులు కూడా కార్మిక చట్టాలను తెలుసుకుని పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాల్సి న అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. జిల్లా కార్మికశాఖ ఆధ్వర్యంలో మంగళ వారం పిల్లలమర్రిలో నిర్వహించిన వెట్టికార్మిక చట్టాల జిల్లాస్థాయి విజి లెన్స్ మానిటరింగ్ కమిటి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. వెట్టి అనేది అనాదిగా వస్తున్నప్పటికి ప్రస్తుతం దాని ప్రభావం మహబూబ్‌నగర్ జిల్లాలో అంతగా లేదని, అయినప్పటికి జిల్లాలో వెట్టి కార్మికరహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు.ఆయా పరిశ్రమల యజమా నులు మాత్రం తప్పనిసరిగా కార్మిక చట్టాలను ఖచ్చితంగా తెలుసు కోవా లని,ముఖ్యంగా బాండెడ్ లేబర్, అంతరాష్ట్ర కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, వాటిలోని నియమ నిబందనలను ఖచ్చితంగా అమలు చేయాల్సి న అవసరం ఉందని ఆయన అన్నారు. ఎక్కడైనా కార్మికులను కొంత కాలానికి పనిచేసేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లయితే ఆ అంశం తప్పనిసరిగా బాండెడ్ లేబర్ చట్టం పరిధిలోకి వస్తుందని, ఎవరైనా కార్మి కులను బాండెడ్ కింద నియమించుకున్నట్లయితే వారు శిక్షకులని, అలాం టి వారిని జైలుకు పంపించే అధికారం కూడా ప్రభుత్వానికి ఉందని, ఈ విషయంలో ఆర్డీఓకు ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ అధికారులను ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ విషయాలన్ని యజమానులు అంద రు తెలుసుకోవాలని, కార్మికులు పనిచేసే చోట అన్ని వసతులను కల్పిం చాలని ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు పనిచేసే చోట అవసరమైతే ఇండ్లను కూడా యజమానులే ఏర్పాటు చేయాల్సి న అవ సరం ఉందని తెలిపారు. అలాగే ఎక్కడైనా కార్మికులు పనిచేసే చోట వారి పిలలలకు చదువు చెప్పించే బాధ్యత కూడా ప్రభుత్వానిదేనని కలెక్టర్ వెల్ల డించారు. వచ్చే వారం నుండి ఇటుక బట్టీలు, పౌల్ట్రీలు, ఫ్లయియాష్ యూనిట్లను తనిఖీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కార్మిక శాఖ డిప్యూటి కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్, ఎల్‌డిఎం కె. భాస్కర్,జిల్లా పంచాయతీ అధికారివెంకటేశ్వర్లు, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీనివాసులు, ఎన్జీఓ సంస్థ అధ్యక్షులు గన్నోజు చంద్రశేఖర్, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ, ప్లయాస్, యూనిట్‌ల యజమానులు తదితరులు హాజరయ్యారు.

## మహిళలపై జరుగుతున్న హింసను అరికడదాం..!

ఉద్యానవన కళాశాల అసోసియేట్ డీన్ డా.లక్ష్మీనారాయణ



మహిళల స్వేచ్ఛకు సంబంధించిన పోస్టరును విడుదల చేస్తున్న దృశ్యం

**పెద్దమందడి,డిసెంబర్ 6 ప్రభాతవార్త:** మహిళలపై జరుగుతున్న వివిధ రకాల హింసను అరికట్టి సమ సమాజంలో వారి అభివృద్ధికి స్వేచ్ఛకు ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సి న అవసరం ఎంతైన ఉందని మోజర్ల ఉద్యానవన కళాశాల అసోసియేట్ డీన్ డా.లక్ష్మీనారాయణ తెలిపారు. నవంబర్ 25నుండి డిసెంబర్ 10వరకు జరుగుతున్న అంతర్జాతీయ స్త్రీ హింసా నిర్మూలన దినోత్స వ అవగాహన సదస్సు మంగళవారం కళా శాలలో వనపర్తి సఖీ కేంద్రం, శ్రీ కొండలక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వ విద్యాలయం మోజర్ల కళాశాల సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో మహిళలు, బాలికలపై వివిధ రూపాల్లో హింస కు ప్రేరేపిస్తున్నారని వారి పట్ల చట్టాలు న్యాయ స్థానా లు కఠినంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సఖీ సిబ్బంది కృష్ణయ్య, వాణి, మంజుల, సఖీ కేంద్రం అందిస్తున్న సేవలను, మహిళల హక్కులు, సాధికారత, గృహ హింస నిరోధక చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సదస్సులో కళాశాల ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఇన్చార్జ్ డా.పి.గౌతమి,అధ్యాపకులుడా.శెహనాజ్,డా.విద్య, డా.శ్రీనివాస్,డా.సైదయ్య,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకకాల రుణ పరిష్కార పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి

**కల్వకుర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** ఏకకాల రుణ పరిష్కార పథకాన్ని కల్వకుర్తి పీహెచ్‌సీ పరిది లోని రైతులు సద్విని యోగం చేసుకో వాలని పీఏసీఎస్ చైర్మన్ తల సాని జనార్దన్‌రెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం కల్వ కుర్తి పట్టణంలోని ప్రాథమిక సహకార కేంద్రం లో ఏర్పాటు చేసిన సమా వేశంలో పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనా ర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు పాత బకా యిలు ఉన్న 185 మంది రైతులకు సంబంధించి 50శాతం వడ్డీ మాఫీ అవుతుందని, కల్వకుర్తి మండల పాత రైతులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోని పీఏసీఎస్ అభివృద్ధికి సహకరించాలన్నారు. రైతులకు మరింత సమాచారం కోసం పీఏసీఎస్ కేంద్రంలో సంప్రదించాలని ఆయన సూచించారు. కల్వకుర్తి, ఊర్కొండ పీఏసీఎస్ కేంద్రాల సహ కారంతో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల ద్వారా886 మంది రైతులనుంచి 1,45,109 బస్తాలు (58,043)క్వింటాళ్లవరి ధాన్యంకొనుగోలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఇంఛార్జ్ జెడ్పీచైర్మన్‌కు ఘన సన్మానం



జెడ్పీ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ దార్లకుమార్

**వెల్దండ, డిసెంబర్6,ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఠాకూర్ బాలాజీసింగ్‌ను జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్లకుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మా నించారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ దార్లకుమార్ మాట్లాడు తూ ఉద్యమ కారుడికి అరుదైన గౌరవం దక్కిందని ఆయన తెలిపారు.

## మన్యంకొండలో వపతిగృహం నిర్మాణపనులను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



**దేవరకద్ర, డిసెంబరు6 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వా మి దేవస్థానంలో తేరుమై దానం వద్ద నిర్మిస్తున్న 18 గదుల వపతి గృహం నిర్మాణపనులను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచన మేర కు జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్ పరిశీలించారు. దేవ స్థానం తేరుమై దానం వద్ద దాదాపు రూ.1.80లక్షలతో 18 గదుల వపతి గృహం నిర్మాణ పనులను గత కొన్ని రోజులుగా చేపడుతున్నారు. అట్టి నిర్మాణ పనులను రాజేశ్వర్‌గౌడ్ పరిశీలించి చైర్మెన అళహరి మధుసూ ధన్‌కుమార్‌న్‌ను అన్ని విషయాలు అడిగి తెలుసుకొన్నారు.ఈ సంద ర్భంగా రాజేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ పనులు నాణ్యవంతంగా చేపట్టాల న్నారు. నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తేలేదన్నారు. పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రా క్టర్‌ను ఆయన ఆదేశించారు. ఈ సంద ర్భంగా ఆయన దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయనపై పురో హితులు అక్షింతలు చల్లి ఆశిర్వ చనం పలికారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు చిన్నయ్యగౌడ్,మారుతిగౌడ్, కురుమ య్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అడవిరావుల చెరువు గ్రామ పంచాయతీని సందర్శించిన సీఈఓ



రికార్డులను పరిశీలిస్తున్న సీఈఓ

**మల్దకల్,డిసెంబరు 6 ప్రభాతవార్త :** పల్లె ప్రగ తి కార్యక్రమంలో భాగం గా మంగళవారం మల్ద కల్ మండలంలోని అడ వి రావుల చెరువు గ్రామ పంచాయతీని జిల్లా పరి షత్ సీఈఓ విజయ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా పల్లె ప్రగతిలో చేపట్టిన వైకుంఠ ధామాన్ని, డంపింగ్ యార్డును,పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణాలను సందర్శించి పరిశీలించారు. క్రీడా ప్రాంగణాన్ని ఆడుకో వడానికి అనువుగా ఉండేలా పిచ్చి మొక్కలు తొలగించాలని అక్కడ ఉన్న కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో ఉనన కమ్యూనిటి ఇంకుడు గుంతల ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా పాఠశాలను కూడా సందర్శించి అక్కడ మధ్యాహ్న భోజనాన్ని కూడానాణ్యతను పరిశీలిం చారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అక్కడ ఉన్న హెచ్ఎంకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిం చాలని అక్కడ ఉన్నహెచ్ఎంకు సూచించారు. అదే విధంగా గ్రామ పంచా యతీ రికార్డులను క్షుణ్ణంగాపరిశీలించారు.కొన్ని రికార్డులుఅప్‌డేట్ కాల దని కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో రికార్డులు అప్ డేట్ చేసి చూపించాలనిఆదేశించారు. కార్యక్రమంలో మల్దకల్ ఎంపి డిఓ జి.కృణయ్య,గ్రామ సర్పంచ్,జిల్లా పరిషత్అధికారులు పాల్గొనగా పాఠశా లలో విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టడం జరిగింది.

## ఈదమ్మ,మైసమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**కెటిదొడ్డి,డిసెంబరు 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్లాపురం తండా గ్రామంలో ఈద మ్మ, మైసమ్మ జాతర సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఈదమ్మ,మైసమ్మ దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవతలైన ఈదమ్మ, మైసమ్మ జాతర సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటిలో పండగ వాతా వరణం నెలకొందని అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గం మల్లాపురం గ్రామంఅన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, ప్రజలందరు సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాల తో,అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల జీవించా లని మనస్ఫూర్తిగా అమ్మ వారిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామ కృష్ణ నాయుడు, సర్పంచ్ శంకరమ్మ, తెరాస నాయ కులు చక్రధర్‌రావు,కురుమన్న,ఆంజనేయులు,సురేష్‌నాయక్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్చకులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**శ్రీరంగాపురం,డిసెంబర్ 6 ప్రభాతవార్త:** జిల్లాలోని అర్చకులను ప్రభుత్వం ఆదుకోవాలని మంగళవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీరంగ నాథ స్వామి ఆలయంలో వనపర్తి జిల్లా ధూపదీప నైవేద్యం అర్చకుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్చకులకు ప్రభుత్వం రూ.6వేల వేతనం ఇస్తుంది, కావున ఇప్పటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి రూ.6వేలు ఇబ్బందిగా ప్రభుత్వం మాపై చొరవ తీసుకోని వేతనాలు పెంచడం అలాగే ఉద్యోగ భద్రతా, హెల్త్ కార్డులు ఇస్తే బాగుంటుందని మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరుకుంటున్నామనీ అన్నారు. ఈ కార్యక్ర మంలో సంఘం అధ్యక్షులు పీవీ లక్ష్మీకాంతాచార్యులు, ప్రధాన కార్యదర్శి రవీంద్రరావు, బాలలింగయ్య, వెంకటయ్య స్వామి, దిలీప్ స్వామి, శ్రీహరిచారి, బీమ్సే రావు, తోటి అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

● ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ అని కేవీపీఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత 66వ వర్ధంతి వేడుకలను నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారమే అంతిమలక్ష్యంగా బహుజనుల కోసం రాజ్యాంగం రచించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించారు. రిజర్వేషన్లను అనుభవిస్తున్న ప్రతి ఒక్కరు ఆయన సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటే రాజ్యాధికారం దానంతట అదే వస్తుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో ప్రజా ప్రతినిధులై పదవులను అనుభవిస్తున్న ఎస్సీ, ఎస్టీ బీసీలు తమ ప్రజలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పలువురు అన్నారు. పదవులు రాగానే పెత్తందారుల వ్యవహరించకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి కృషి చేస్తే బాగుంటుందని, వెనుకబడిన జాతులు అభివృద్ధి చెందుతాయన్నారు. రాజ్యాంగ రచయిత, ప్రపంచ మేధావి అంబేద్కర్ అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో బహుజనులు ఏకతాటిపైకి వచ్చి రాజ్యాధికారం కోసం కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్న దళితులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని, దళిత బంధు నియోజకవర్గానికి 5వేల యూనిట్లు ఇవ్వాలని, 342 జీవోను సవరించి దళిత కుటుంబానికి ఉచిత విద్యుత్‌ను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రామయ్య, గుంపల్లి అశోక్, జిల్లా నాయకులు సురేష్, బాలస్వామి తదితరులు ఉన్నారు.

**నారాయణపేట,డిసెంబరు 6 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నారాయణపేట జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్, మక్తల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, అదేవిధంగా మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జ్యోతి, మక్తల్ అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**అచ్చంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలు కన్న స్వరాజ్యాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించకపోతే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అధికారం దక్కేది కాదని ఆయన తెలిపారు.లింగాల చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు వేర్వురుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని పులిజాల గ్రామంలో ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, గోరటి వెంకన్నలు అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పూలే అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులుమహేందర్‌నాథ్,టౌన్ ప్రెసిడెంట్ దాసు, మహబూబ్‌అలీ, నాయకులు వెంకటేష్, జనార్థన్, జీవన్‌కుమార్,నిరంజన్, వెంకటేశ్వర్లు, జహంగీర్, ఖాజామియా,అక్బర్,బురాన్, అంబేద్కర్‌సంఘం నాయకులు పాల్గొన్నారు.

**వంగూరులో:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను వంగూరు మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం,అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు స్వామి, బీసీసంఘం అధ్యక్షులుజువ్వ కృష్ణయ్య, నాయకులు సాయిలు, హన్మంతు, సైదులు, గణేష్ తదితరులు ఉన్నారు.

**వెల్దండ, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ భవనానికి ప్రహరిగోడ నిర్మాణానికి గ్రామ పంచాయతీ ద్వారా నిధులు అందజేస్తానని గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు మోతిలాల్‌నాయక్, విజయేందర్‌రెడ్డి,అనిల్‌కుమార్, పర్వత్‌రెడ్డి, జంగయ్య యాదవ్,బాలస్వామి,టీ.జంగయ్య,శంకర్‌నాయక్, పంతులనాయక్, యాదగిరి, రవికుమార్, పాండుచారి, మల్లేష్, విష్ణుగౌడ్, రామకృష్ణ, శ్రీనివాస్‌గౌడ్,గెల్వయ్య,వెంకటేష్ ముదిరాజ్, పుల్లయ్య, రవిగౌడ్, ఎస్.శేఖర్, దేవేందర్,గజిని శ్రీను,తిరుపతయ్య,సక్రు,రమేష్‌నాయక్ ఉన్నారు.

**వనపర్తి రూరల్,డిసెంబర్6 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతా రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ కుగిరిజన సేవా సంఘం, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు అంబేద్కర్ కు పూలమాలవేసి ఘనంగా నివాళులుఅర్పించారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి అర్జున్ నాయక్, ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు శక్రు నాయక్, సేవా సంఘం ఉపాధ్యక్షులు సూర్యనాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్,డిసెంబర్ 6 ప్రభాతవార్త:** సీపీఎం పార్టీ వనపర్తి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ వర్ధంతిని గనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ టౌన్ కార్యదర్శి గోపాలకృష్ణ, పట్టణ కమిటీ సభ్యులుపరమేశ్వర్ ఆచారి, రమేష్, మదన్, ఉమా, బీసన్న, గట్టయ్య, ఎత్తం మహేష్, సాయిలీల, రత్నయ్య, బంకలి కురుమయ్య, పుట్ట విష్ణు, రాజేష్, అర్జున్, నరసింహ, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో:** వనపర్తి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బి.రాములు, వెంకటయ్య యాదవ్, నందిమల్ల అశోక్, రవియాదవ్, వహీద్, ఆవుల శ్రీను, చిన్నయ్య యాదవ్, పి.బాలయ్య, ఖాదర్, డి.బాలరాజు, ఎం.బాలు నాయుడు పాల్గొన్నారు.

**జనసేన ఆధ్వర్యంలో:** వనపర్తి టౌన్,డిసెంబర్ 06 ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా జనసేన నాయకులు ముకుంద నాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శివ, సురేష్, రాజశేఖర్, ఆంజనేయులు,ఆనంద్, మహేష్, సలీమ్, రాముడు, విజయ్, రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత,డిసెంబర్ 6 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం నేత డా.బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో బస్టాండ్ దగ్గర బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ వి.మంగమ్మ నాగభూషణం గౌడ్ అంబేద్కర్ జాతర జిల్లా కార్యదర్శి కావలి విజయ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.ఇశ్యామ్ సుందర్, ఎస్.అజయ్, డీసీ రాజశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఎస్.ఎం అరుణ్ కుమార్, జుబేర్, శ్యామ్, మహిందర్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు డా.బీ.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించారు.

**వనపర్తి రూరల్,డిసెంబర్ 6 ప్రభాతవార్త:** వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగాపురి కొండయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాఆట్లడుతూ బీ.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో బడుగు బలహీనా వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించడం వలన బడుగు బలహీనా వర్గాలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల వెనకపడ్డ కులాలని అభివృద్ధి స్థితిలోకి చేరుకుంటున్నాయని ఆయనపేర్కొన్నారు. ఈకార్యక్రమంలోగ్రామస్థులు,యువకులు పాల్గొన్నారు.



















**దేవరకద్ర,డిసెంబరు6 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో మంగళవారం భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్రలో సంతబజారు సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్, తహశీల్దార్ జ్యోతి,టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,సర్పంచ్ కొండ విజయలక్ష్మీ,యంపీడీఓ శ్రీనివాస్,ఎస్ఐ భగవంతరెడ్డి,మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకటేష్,టీపీసీసీ సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, నాయకులు దొబ్బలి అంజనేయులు,జగన్,రాజమూరి శ్రీనివాసులు,కుర్వ రాందాసు,అంజనేయులు,రాము,బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**డోకూర్,కౌకుంట్ల,గోపన్‌పల్లిలలో:** దేవరకద్ర మండలంలోని డోకూర్, కౌకుంట్లలలో మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా డోకూర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య,ప్రధానోపాధ్యాయులు నాగేందర్‌లతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కౌకుంట్లలో కూడ మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అలాగే గోపన్‌పల్లిలో కూడ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇక్కడ కూడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలో వేసి నివాళులు అర్పించారు.

**కల్వకుర్తి, డిసెంబర్6, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో ప్రజల భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ వృద్ధాశ్రమంలో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతిని మంగళవారం నిర్వహించుకున్నారు. కార్యక్రమానికి పీఏసీఎస్ ఛైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ డొక్క హరిదాస్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్ బోజిరెడ్డిలుహజరై అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వారు కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షులు నేరటి శేఖర్, నాయకులు అశోక్‌చారి, జంబులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ల వెంకటయ్య, వృద్ధులు, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

**పార్టీలు, ఆయా యువజన సంఘాలఆధ్వర్యంలో:** కల్వకుర్తి మున్సిపాలిటిలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు, ఆయా యువజన సంఘాల, తెలంగాణ మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత 66వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు, మాల మహానాడు నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారమే అంతిమలక్ష్యంగా బహుజనుల కోసం రాజ్యాంగం రచించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించారు. రిజర్వేషన్లను అనుభవిస్తున్న ప్రతి ఒక్కరు ఆయన సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటే రాజ్యాధికారం దానంతట అదే వస్తుందని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో ప్రజా ప్రతినిధులై పదవులను అనుభవిస్తున్న ఎస్సీ, ఎస్టీ బీసీలు తమ ప్రజలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పలువురు అన్నారు. పదవులు రాగానే పెత్తందారుల వ్యవహరించకుండా ఎస్సీ,ఎస్టీ, బీసీల అభివృద్ధికికృషి చేస్తే బాగుంటుందని, వెనుకబడిన జాతులు అభివృద్ధి చెందుతాయన్నారు. రాజ్యాంగ రచయిత, ప్రపంచ మేధావి అంబేద్కర్ అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ షాహేద్, మాజీ ఛైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ ఛైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, డాక్టర్ శివరాం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు బాలునాయక్, బోజిరెడ్డి, సైదులు గౌడ్, గోరటి శ్రీనివాసులు,లక్ష్మి చిన్నరాంరెడ్డి, ఏజాస్, సూర్యప్రకాష్‌రావు, కోఆప్షన్ సభ్యులు మనోహర్‌రెడ్డి, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి,నాయకులు కిశోర్‌రెడ్డి,నూనె శ్రీను,తాహేర్‌అలీ,నేరటి శేఖర్,ఎల్ఐసీ సత్యం,సతీష్,చిత్తారి శ్రీను,రామకృష్ణ, మబ్బు సాయన్న మాదిగ, కనుక రాంపర్వతాలు, సుధాకర్, చెన్నకేశవులు, ఆనంద్,కృష్ణ, శ్రావణ్,మల్లేష్, సుధాకర్, శేఖర్, ముజ్జు, బాలగౌడ్, తర్నికల్ సర్పంచ్ పాండుగౌడ్, ఎంపీటీసీ శ్రీను, రాంపూర్ మాజీ సర్పంచ్ శ్రీను, ఎనుగొండ నరేందర్, బండి సుదర్శన్, బాలరాజు, కనుక భారతి, సామ నాగరాజు ఉన్నారు.

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 6 ప్రభాతవార్త:** బహుజన సప్త సమాజానికి మర్గదర్శకుడు, భారతరత్న, బహుజనుల రాజకీయ దిశ దశా నిర్దేశకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు బద్దని మల్లేష్, మండల ఉపాధ్యక్షులు మొల్గర రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు.కార్యక్రమంలో మండలకార్యదర్శి యాదగిరి, అనిల్, కురుమయ్య,శాంతయ్య,స్వామి,నరసింహ,జగన్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపురం,డిసెంబర్6 ప్రభాతవార్త:** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్య క్షులు నారాయణ, ఉపాధ్యక్షులు ఆశన్న,ఎంపీపీ గాయిత్రిపృథ్వీరాజ్,జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్, గ్రామ సర్పంచ్ వినీలారాణి కురు మయ్య,ఎంపీటీసీ గూడెంఎల్లస్వామి,ఉపసర్పంచ్ చీర్లశివ సాగర్, గ్రామ కార్యదర్శి నందకిషోర్, మాజీ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు లెక్చరర్ కురుమూర్తి, సివిక్స్ లెక్చరర్ శ్రీనివాసులు, సంఘం సభ్యులు భాస్కర్, జగన్, భగవంతు, కృష్ణయ్య, వివిధ కుల సంఘాల నాయకులు శ్రీనివాసులు, వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్,వార్డుమెంబర్ మద్దిలేటి, రాజు, పండ్ల రంగన్న, చింతలయ్య తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు,డిసెంబర్6 ప్రభాతవార్త:** అంబేద్కర్ 66వ వర్ధంతి భారత స్వతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటు పడిన మహానేత, భారతరత్న డా.బీ.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పెబ్బేరు పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు గంధం ఉత్తమ్ కుమార్ ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు మయూరి, గణేష్,ఉదయ్ కుమార్, గౌతమ్ రాజ్, లోకేష్, గౌరవ సలహాదారులు చెలిమిల్లఅంబేద్కర్‌యువజన సంఘం, వివిధసంఘాల నాయకులు,పార్టీ నాయకులు కాంగ్రెస్,బీఎస్పీ,టీఆర్ఎస్, ఎంఐఎం కార్యకర్తలు పాల్గొని ఆమహనీయుని స్మరించుకుంటూ నివాళి అర్పించారు.

**ఇటిక్యాల,డిసెంబరు6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామ పెద్దలు, యువకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని చాగాపురం, ఉదండాపురం, వల్లూరు వివిధగ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు గ్రామలలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నివాళులర్పించారు.

**రాజాపూర్,డిసెంబరు 6 ప్రభాతవార్త:** మండల కేంద్రం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి నిర్వహించడం జరిగింది.వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంటరానితనం నిర్మూలన కోసం,సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన సమతామూర్తి మన అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి హన్మగళ్ల నర్సింలు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కప్పెరి బచ్చా రెడ్డి, పల్లెశేఖర్, ఎమ్మార్పీఎస్ నరిగె యాదయ్య, ఇస్తరయ్య, నర్సింలు, వార్డుమెంబర్‌నర్సింహ, మహిపాల్, పల్లెరవి,మల్లెపాగ రామకృష్ణ, యాదయ్య, శేఖర్, చెన్నయ్య,శ్రీను, పల్లె శ్రీకాంత్, జనార్దన్, రాజు, నర్సింలు, హరికృష్ణ, శ్రీశైలం, పాలమూరు జిల్లా ఎస్‌సిఆర్‌పిఎస్ అధ్యక్షులు ఆదిత్య, బిఎస్పీ మండల అధ్యక్షులు కాకర్జాల యాదగిరి, బయిల్ల నర్సింలు, రాజాపూర్ మండల అధ్యక్షులు పస్పుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి హన్మగళ్ల బాల్‌రాజు పాల్గొన్నారు.

**లింగాల,డిసెంబరు 6 ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాలలో వివిధ పార్టీల నాయకులు మంగళవారం డా.బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఆవరణలో ఉన్న కాంస్య విగ్రహాన్ని వివిధ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు మాటాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, హనుమంత్ నాయక్,పర్వతాలు, కవిత, నీలవేణి, రవిశంకర్,బాత్క లక్ష్మమ్మ, యువజన సంఘం నాయకులు, కురుమయ్య, మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు పాల్గొన్నారు.















## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ
## ఇద్దరు గిరిజన యువకులు మృతి

**కోయిల్‌కొండ,డిసెంబరు 6 ప్రభాతవార్త:** సొంత ఊరిలో దసరా పండగను జరుపుకుందామని ఎంతో ఆనందంగా మహారాష్ట్రలోని పూనె నుంచి ఇద్దరు గిరిజన యువకులు సొంత ఊరుకు చేరుకున్నారు. పండగ సామాగ్రి కోసం ద్విచక్ర వాహనంపై మహబూబ్‌నగర్ వెళ్లితిరిగి వస్తుండగా మహబూబ్‌నగర్ పరిదిలో గల రేగడిగడ్డ తండా ప్రధాన రహదారి దగ్గర అతివేగంతో వస్తున్న టిఎస్ 06 యుడి 7245 గల లారీ బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, తండా వాసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కోయిల్‌కొండ మండలం ఉమ్మడి కేశ్వాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల పెద్దతండాకు చెందిన వెంకటేష్ (22), ప్రకాష్ (23) బతుకు దెరువు నిమిత్తం పూణెలో ఒకరు మేస్త్రీ, ఒకరు పెయింటర్‌గా పనులు చేస్తూ జీవనం గడిపేవారు. గిరిజనుల ఆరాధ్యదైవమైన దసరా తుల్జాభవాని పండగల నిమిత్తం సొంత గ్రామానికి వస్తే పండగ జరుపుకుందామన్న ఆనందం ఎంతోసేపు నిలబడలేదు. చేతికి వచ్చిన కొడుకులను మృత్యు రూపంలో లారీ ఢీకొట్టడంతో వారు మరణించడంతో వెంకటేష్, ప్రకాష్ కుటుంబాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు బోరున విలపిస్తూ మా కొడుకులు ఎక్కడ ఉన్నారంటూ వారు రోదిస్తుండడంతో చూపరులు సైతం కంటతడి పెట్టుకున్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలనిమండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ సభ్యులు రాముడునాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



మృతుడు వెంకటేష్ (ఫైల్)



లారీ ఢీకొట్టడంతో మృత్యువాత పడ్డ యువకుడు

## ఉన్నత పాఠశాల గదిలో మద్యం సీసాలు!

● పోలీసులకు హెచ్‌ఎం కార్యదర్శి ఫిర్యాదు



**ఇటిక్యాల,డిసెంబరు 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ధర్మవరం గ్రామ ఉన్నత పాఠశాలలోని ఓగదిలో అంగన్‌వాడి కేంద్రం నిర్వహిస్తుండగా ఆ గదిలోనే సోమవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి ఖాళీ బాటిళ్లను అక్కడే వదిలేసి వెళ్లిన ఘటన చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం ప్రతిరోజులాగే పాఠశాలలో పనిచేసే స్వీపర్, విద్యార్థులు పాఠశాలకు చేరు కుని గదిలోని ఖాళీ మద్యం బాటిళ్లను చూసి ఉపాధ్యాయుల దృష్టికి తీసుకు పోయారు. పాఠశాలలో ఇలాంటి ఘటన జరగడంతో ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ,పంచాయతీ కార్యదర్శి,సర్పంచ్ దృష్టికి తీసుకుపోగా జరిగినఘటనను హెచ్‌ఎం పంచాయతీ కార్యదర్శి కోదండపురం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంకటస్వామి ఆదేశాల మేరకు పోలీసులు ధర్మవరం గ్రామ పాఠశాలకు చేరుకుని పాఠశాలలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు దృశ్యాలనువారు పరిశీలించారు. కెమెరాలదృశ్యాల ఆధారంగా వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటస్వామి తెలిపారు.

## 60వ జాతీయ హోంగార్డ్సు ఆవిర్భావ దినోత్సవం



**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు6 ప్రభాతవార్త:** 60వ జాతీయ హోంగార్డ్సు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్టేట్ హోంగార్డ్సు అధ్యక్షులు డా. కొత్వాల్ దయానంద్ ఆధ్వర్యంలో వచ్చిన హోంగార్డులు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి హోంగార్డులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో, ఏ రాష్ట్రంలో లేని విధంగా హోంగార్డులకు అత్యధిక వేతనాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు నరేష్, శ్రీశైలం, మహేందర్‌గౌడ్, రవికుమార్, హర్షద్, శ్రావణ్ పాల్గొన్నారు.

## 8వ తేదీలోగా వందశాతం కొత్త ఓటర్ల నమోదు చేపట్టాలి

**ఇటిక్యాల,డిసెంబరు6 ప్రభాతవార్త:** దేశమంతా గణనీయమైన మార్పు చెందుతున్నదని, ఓటరు నమోదు అనే బృహత్తర కార్యక్రమం ద్వారా నూతన ఓటర్లకు ఓటు హక్కు కల్పించబడుతుందని 2023 స్పెషల్ సమ్మరీ ఎలక్షన్ పరిశీలకులు ఐఎఎస్ అధికారి శ్రీనివాసరాజు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాకు పరిశీలనకు వచ్చిన ఆయన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నిండిన యువతీ, యువకులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి ఓటరు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఆదేశించారు. డిగ్రీ చదివే విద్యార్థులు ఫారం 6 ద్వారా ఓటరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మారుతున్న టెక్నాలజీని బట్టి ఎపిక్ కార్డు వెంటనే మంజూరు చేస్తారని తెలిపారు. అనంతరం బిఎల్ఓలతో మాట్లాడి ఎన్ని దరఖాస్తులు పూర్తయ్యాయి. ఎంతమందిని నమోదు చేశారు, ఆన్‌లైన్‌లో నమోదు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ అపూర్వచౌహాన్,ఆర్డీఓ రాములు, ఇటిక్యాల తహసిల్దార్ సుబ్రమణ్యం,ఆర్ఐప్రశాంత్‌గౌడ్, ఎర్రవల్లి సర్పంచ్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**అచ్చంపేట, డిసెంబర్6, ప్రభాతవార్త:** దివ్యాంగుల సమగ్రాభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనమై ఉన్న దివ్యాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేయడంపై దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా బల్మూర్ ప్రధాన కార్యదర్శి బాలీశ్వర్, ఉపాధ్యక్షులు రామస్వామిల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగుల సమగ్రాభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తుందన్నారు. దివ్యాంగుల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అవకాశం ఉన్న ప్రతి చోట ఆత్మగౌరవాన్ని సాధికారత పెంచే విధంగా అన్ని కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని ఆయన పేర్కొన్నారు.దేశంలోనే తొలిసారిగా దివ్యాంగుల కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివకుమార్,సాయిరాం,హుసైన్, మునీర్, శేఖర్, నరేష్, సాయిలు, శ్రీను, వెంకటస్వామి,రాము,మల్లేష్, మహేష్, శ్రీను, లక్ష్మయ్య, వెంకటేష్ ఉన్నారు.

## తిమ్మప్పస్వామికి రెండున్నర తులాల బంగారు వితరణ

**మల్దకల్,డిసెంబరు 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శేషంపల్లి గ్రామానికి చెందిన ఎస్. విజయమోహన్‌రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామికి రెండున్నర తులాల బంగారాన్ని మంగళవారం ఆలయ ఛైర్మన్ ప్రహ్లదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డికి అందజేశారు. అంతకుముందు వారు దేవాలయంలో స్వామివారి దగ్గర ఉంచి పూజలు, పంచామృతాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు వారినిఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి,మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పెద్దతిమ్మారెడ్డి, సర్పంచ్ ప్రతాప్, జగన్మోహన్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, అరవిందరావు, చంద్రశేఖర్‌రావు, ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదనాచార్యులు, రవి ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.